క్లుప్తంగా

విద్యార్థుల సంఖ్య పెంచాలి

కెరమెరి: విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని మండల విద్యాధికారి ఆడే ప్రకాశ్ అన్నారు. మండలంలోని అగర్‌వాడ, సాకడ(పి) ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. టీచర్, విద్యార్థుల హాజరు పట్టిక, ఎండీఎం రిజిస్టర్ త దితర రికార్డులు పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్ర స్తుతం వానాకాలం కావడంతో ఎండీఎంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వంటపాత్రల ను శుభ్రంగా కడగాలని, కిచెన్ గదిని ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని పేర్కొన్నారు. తాజా కూరగాయలతో వంటలు చేయాలని సూచించారు.

భారత్ బంద్‌కు మద్దతుగా నిరసన

వాంకిడి: బీహార్ రాష్ట్రంలోని గయా జిల్లాలో గల మహాబోధి బుద్ధ విహార్‌ను బౌద్ధులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బౌద్ధ బిక్షువులు చేపట్టిన భారత్‌బంద్‌కు మద్దతుగా మంగళవారం మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై బౌద్ధ సంఘం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్, అంబేడ్కర్ సంఘం వాంకిడి అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, నాయకులు విజయ్ ఉప్రె, జయరాం , పాండు, రోషన్, అరుణ్, రాజేంద్రప్రసాద్, రమేశ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

'సమాజాన్ని మార్చే శక్తి మీడియాకుంది'

ఆసిఫాబాద్‌అర్బన్: సమాజంలో నూతన మార్పులు తీసుకొచ్చే గొప్ప శక్తి మీడియాకు ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్‌రావు అన్నారు. ఆసిఫాబాద్‌కు నూతనంగా ఎంపికైన ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి సదాశివ్‌లను మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్‌తో కలిసి శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు బాలేష్‌గౌడ్, మల్లేశ్, గుండాశ్యాం, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వర్షవాస్ కమిటీ ఎన్నిక

వాంకిడి: ఈ నెల 10 నుంచి మూడు నెలల పాటు నిర్వహించనున్న వర్షవాస్ కార్యక్రమానికి సంబంధించిన నూతన కమిటీని మంగళవారం బౌద్ధ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బౌద్ధ ఉపాసకులు పాండూజీ జాడె, ఉపాధ్యక్షుడిగా మహోల్కర్ విక్రు, జాడి రోషన్, ప్రధాన కార్యదర్శిగా దుర్గం పెంటు, సహాయ కార్యదర్శులుగా సెలట్‌కార్ పెంటు, చంద్రమణి, కోశాధికారిగా దుర్గం చింటు, జాడి వెంకటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బౌద్ధ సంఘం నాయకులు అశోక్ మహోల్కర్, దుర్గం దుర్గాజీ, విజయ్ ఉప్రె పాల్గొన్నారు.

రాజ్‌గోండ్ సేవా సమితి కార్యవర్గం

దహెగాం: రాజ్‌గోండ్ సేవా సమితి గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ మండల నూతన కమిటీని ఆ సంఘం జాతీయ నాయకుడు సిడాం అర్జు, జిల్లా మేడి కుర్సెంగ మోతిరాంల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. మండల సార్మేడి కనక శ్రీనివాస్, ఉప మేడి మల్లయ్య, రాయ్ యజమాని కుడ్మెత సుగునయ్య, గీతాదారు శేగం రాకేశ్, కోశాధికారి కనక రమేశ్, ప్రచార కార్యదర్శిగా కర్పెత పుల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా బోయిన శాంత, జనార్దన్, లగ్గామ దామోదర్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గురుకులంలో ఎన్నికలు

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో మంగళవారం స్టూడెంట్ ఎన్నికలు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ భద్రయ్య తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలనే ఉద్దేశంతో గురుకులంలో ఎస్‌పీఎల్, సీపీఎస్, స్పోర్ట్స్, సిక్, కల్చరల్, లైబ్రరీ తదితర విభాగాలలో ఎన్నికలు నిర్వహించామన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



సన్మానిస్తున్న జీఎం విజయ భాస్కర్‌రెడ్డి

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలో ఏరియా ఇంజనీరుగా పనిచేసి కార్పొరేట్‌కు జీఎం (ఈఅండ్ ఎం) ట్రాన్స్‌పోర్ట్‌గా బదిలీపై వెళ్తున్న ఎం.రామనాథంను మంగళవారం ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి ఏరియా అధికారులతో కలిసి రామనాథంను శాలువాతో సన్మానించి మొక్క అందజేశారు. అధికారుల సంఘం అధ్యక్షుడు నరేందర్, ఎస్వోటూజీఎం రాజమల్లు, డీజీఎంలు ఉజ్వల్‌కుమార్ బెహరా, కృష్ణమూర్తి, ప్రాజెక్టు ఇంజనీరు వీరన్న, డీజీఎం సివిల్ మదీనాబాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, డీవైపీఎం రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయమేది?



గంగాపూర్ గేట్ మూసి ట్రాకు మరమ్మతులు చేస్తున్న రైల్వే అధికారులు

- మూడు రోజులపాటు గంగాపూర్ గేట్ మూసివేత
- ట్రాక్ అవతలివైపు ఉన్న ప్రజలకు తిప్పలు
- 17 కి.మీ అదనపు ప్రయాణం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

రెబ్బెన: మండల కేంద్రంలో ఉన్న గంగాపూర్ రైల్వే గేట్‌తో ట్రాకుకు అవతలి వైపు ఉన్న గ్రామాల ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా ఈ గేట్ స్థానంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించకపోవడంతో రైళ్ల రాకపోకల సమయంలో వాహనదారులు, ప్రజలు గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ట్రాకుకు అవతలి వైపు ఉన్న గ్రామాల ప్రజలకు ఇది నిత్యకృత్యంగా మారింది. కాగా గేట్ వద్ద లెవల్ క్రాసింగ్ ట్రాకు మరమ్మతుల పేరుతో గేట్‌ను రెండు, మూడు రోజుల పాటు అధికారులు మూసివేస్తున్నారు. ఈ సమయంలో ట్రాకు అవతలి గ్రామాల ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా మారుతోంది.

చుట్టూ తిరగాల్సిందే..

మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో సగం గ్రామపంచాయతీలు గంగాపూర్ గేట్‌కు అవతలివైపే ఉన్నాయి. గంగాపూర్, లక్ష్మీపూర్, పాశిగాం, తుంగెడ, మాద్వాయిగూడ, నంబాల, దర్మారం, రాజారం, నారాయణపూర్, కిష్టాపూర్, జక్కులపెల్లి, కొమురవెల్లి గ్రామపంచాయతీలు, వాటి పరిధిలోని మరో 20 గ్రామాలు గేట్ అవతలివైపు ఉన్నాయి. ఈ గ్రామాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు మండల కేంద్రానికి రావాలంటే గంగాపూర్ గేట్ దాటి రావాల్సిందే. రైళ్ల రాకపోకల సమయంలో గేట్ మూసివేస్తే ఒక్కోసారి 4, 5 రైళ్లు వెళ్లే వరకు గేట్ తెరవడం లేదు. ఈ సమయంలో వాహనదారులు గేట్ వద్దే నిరీక్షించాల్సి వస్తోంది. ఇది ప్రతీరోజు జరిగే తంతు కాగా గేట్ వద్ద లెవెల్ క్రాసింగ్ ట్రాక్ మరమ్మతులతో గేట్‌ను రోజుల తరబడి మూసివేస్తున్నారు. మాద్వాయిగూడ, జక్కులపెల్లి వంటి ప్రాంతాల నుంచి ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే సుమారు 12 కి.మీ ప్రయాణించాలి. అంతదూరం నుంచి వచ్చే వారు మండల కేంద్రంలో ఉన్న గంగాపూర్ గేట్‌ను మూసివేసిన ప్రతీసారి ట్రాకు దాటి రావాలంటే నంబాల, తక్కళ్లపల్లి మీదుగా మండల కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. గేట్ నుంచి కేవలం 500 మీటర్ల దూరంలో ఉండే మండల కేంద్రానికి చేరుకోవడానికి గేట్‌మూసిన ప్రతీసారి గంగాపూర్, తుంగెడ, మాద్వాయిగూడ ప్రాంతాల నుంచి వచ్చే వారు సుమారు 17 కి.మీ అదనంగా ప్రయాణిస్తున్నారు. నంబాల, నారాయణపూర్, కిష్టాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు అదనంగా 12 కి.మీ ప్రయాణించాల్సి వస్తోంది. కాగా గంగాపూర్ గేట్‌ను మూసివేయడంతో ఎరువులను కొనుగోలు చేసిన రైతులు వాటిని గ్రామాలకు తరలించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అధికారుల అలసత్వం..

తాజాగా మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజుల పాటు గంగాపూర్ గేట్‌ను మూసివేసి ట్రాక్ మరమ్మతులు ప్రారంభించారు. మూడు రోజుల పాటు గేట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులతో పాటు రెబ్బెన, గంగాపూర్ గ్రామపంచాయతీ అధికారులకు సైతం సమాచారం అందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారులు తమకేమీ పట్టనట్లుగా ఉండటంతో ప్రజలకు, రైతులకు తిప్పలు తప్పడం లేదు.

ప్రతీరోజు నరకం..



గంగాపూర్ గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రతీరోజు డ్యూటీకి వెళ్లే సమయంలో నరకం అనుభవిస్తున్నాం. ఒక్కోసారి 4, 5 ట్రైన్‌లు వెళ్లే వరకు గేట్‌ను తెరవడం లేదు. దాంతో సమయమంతా గేట్ వద్దే వృథా అవుతోంది. గేట్ కారణంగా డ్యూటీకి ముందుగా బయలుదేరాల్సి వస్తోంది.

– సాయికృష్ణ, తుంగెడ

అధికారులు దృష్టి పెట్టాలి



ట్రాకు మరమ్మతుల కోసం గంగాపూర్ గేట్‌ను రోజుల తరబడి మూసివేస్తున్నారు. ఆ సమయంలో అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ప్రత్యామ్నాయం లేక గేట్ నుంచి 500 మీ దూరంలో ఉండే మండలకేంద్రానికి చేరడానికి చుట్టూ 17 కి.మీ దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

– వడాయి అరుణ్, గంగాపూర్

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి



మండల కేంద్రంలోని గంగాపూర్ గేట్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి. అన్ని ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ బ్రిడ్జీలు నిర్మించారు కానీ గంగాపూర్ గేట్ వద్ద మాత్రం నిర్మాణం చేపట్టడం లేదు. దాంతో రైళ్ల రాకపోకల సమయంలో, ట్రాకు మరమ్మతుల సమయంలో చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.

– రాజు, రెబ్బెన

రాజంపేటకు పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, పక్కన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్: మండలంలోని రాజంపేట గ్రామ పంచాయతీకి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుంచి పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ, రాజంపేట గ్రామ పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పడే సమయంలో రాజంపేటను పది వార్డులతో నూతన పంచాయతీగా ఏర్పాటు చేశారని, అక్కడ 1,750 మంది జనాభా ఉన్నారని తెలిపారు. మున్సిపాలిటీతోపాటు రాజంపేట పంచాయతీలో ప్రతిరోజూ తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు శుభ్రపరచాలన్నారు. రాజంపేటకు ట్రాక్టర్, చెత్త తరలించే ట్రాలీలు అందించాలని, గ్రామంలో వీధిదీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. సమావేశంలో డీపీవో భిక్షపతి, డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, ఎంపీడీవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి



ఆసిఫాబాద్‌అర్బన్: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: దేశవ్యాప్తంగా ఈ నెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్ర దం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. కార్మిక వ ర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సప్త బాలకిషన్, నాయకులు కమలాకర్, శంకర్, వెంకన్న, నరేశ్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: జూలై9 న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులకు ఆశ కార్యకర్తలతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఆశ కార్యకర్తలు పంచశీల, భాగ్యలక్ష్మి, సురేశ్, సరోజ, కేసరి, వనిత, లక్ష్మి, జమిల, శైనాజీ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొని కేంద్రానికి తగిన గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారి సుజిత్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి నర్సయ్య, ఎస్‌హెచ్‌ఎం ఎంప్లాయీస్ యూనియన్ జాయింట్ సెక్రటరీ ప్రమీల, మృదుల్ మండల్, వనిత, సునీత పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌టౌన్: వైద్యుడికి సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

కౌటాల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ వర్కర్లు సమ్మె నోటీసు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, నాలుగు లేబర్ కోడ్‌ల అమలు రద్దు చేయాలన్నారు. ఆశ వర్కర్లను 3వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి, నాయకులు మోగ్ర, అర్చన, శంకరబాయి పాల్గొన్నారు.

జీవో 49 రద్దు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వాంకిడి: ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టే కుట్రలో భాగంగా తీసుకొచ్చిన జీవో 49 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఏజీఎస్ సంఘం నాయకులు మంగళవారం తహసీల్దార్ డి.కవితకు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ జీవో 49 ద్వారా 37400 ఎకరాలను రిజర్వ్ చేసిందని, దీనిలో ఆదివాసీలతో పాటు గిరిజనేతరుల పోడు భూములు ఉన్నాయన్నారు. 339 గ్రామాలలో సదస్సులు నిర్వహించినట్లు అటవీశాఖ అధికారులు చెప్పడంలో నిజం లేదన్నారు. భవిష్యత్తులో ఆయా గ్రామాలను ఖాళీ చేయించే కుట్ర జరుగుతుందన్నారు. ఆదివాసీలకు నష్టం కలిగించే జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్, ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్, జిల్లా నాయకులు సిడాం పగ్గు, సిడాం అన్నిగ తదితరులు ఉన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీపీ అరిగెల మల్లిఖార్జున్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆసిఫాబాద్ మండల వ్యవసాయ అధికారి మిలింద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులను కలిసి విన్నవించుకున్నా ఇప్పటివరకు రైతులకు సరిపడా ఎరువులు లభించకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా మండలంలో రైతులకు సరిపడా ఎరువులు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, శంకర్, రాజయ్య, కోటేశ్, మధుకర్, మల్లేశ్, ప్రహ్లాద్, పెంటు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి



సేఫ్టీ పరికరాలు అందజేస్తున్న ఎస్ఈ శేషారావు

వాంకిడి: విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషారావు రాథోడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సేఫ్టీ బెల్ట్స్, హెల్మెట్‌లు, చేతి గ్లౌవ్స్, ఎర్త్ పైప్స్ వంటి సేఫ్టీ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఈ ఫిరోజ్‌ఖాన్, వాంకిడి ఏఈ దుస్స శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ కాటమ్ శరత్‌చంద్ర, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ప్రాధాన్యత

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో మహిళలు, చి న్నారుల రక్షణకు పోలీసుశాఖ ప్రాధాన్యత ఇస్తోందని, బాధితులు నిర్భయంగా తమను సంప్రదించాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షీటీం ద్వారా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా షీటీంల ద్వారా జూన్‌లో 86 హాట్‌స్పాట్ ప్రాంతాల్లో 22 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 18 ఫిర్యాదులు రాగా, ఇందులో ఏడు ఎఫ్ఐఆర్, నాలుగు కేసుల్లో కౌన్సెలింగ్, రెండు పెట్టీ కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. అన్యాయానికి గురైనప్పుడు ధైర్యంగా షీటీం, యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. అ త్యవసర సమయాల్లో ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నం.87126 70564, కాగజ్‌నగర్ డివిజన్ షీటీం నం .87126 70565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

30 పోలీస్ యాక్ట్ కొనసాగింపు

ఆసిఫాబాద్‌అర్బన్: శాంతిభద్రతలు, ప్రశాంతతను పెంపొందించేందుకు జిల్లావ్యాప్తంగా జూలై 1 నుంచి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ 1861 అమలు చేస్తున్నామని ఎస్పీ కాంతిలా ల్ పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ డివిజనల్ అధికారి లేదా ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పబ్లిక్ సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా నిర్వహించొద్దన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజేలపై నిషేధం ఉంటుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించా రు.

గుడుంబా పట్టివేత

కెరమెరి: మండలంలోని సామ్లగూడ గ్రామానికి చెందిన రాథోడ్ అర్జున్ మంగళవారం ద్విచక్ర వాహనంపై గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై ఎస్.మధుకర్ తెలిపారు. అనార్‌పల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అనార్‌పల్లి నుంచి కెరమెరికి విక్రయించేందుకు తీసుకొస్తున్న 10 లీటర్ల గుడుంబా పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం



బెజ్జూర్: అవినాష్‌ను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది



వాంకిడిలో..

బెజ్జూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ కేక్ కట్ చేసి వైద్య సిబ్బందికి డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు, సిబ్బంది ముందుంటామని పేర్కొన్నారు. అనంతరం సిబ్బంది డాక్టర్ అవినాష్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్ ఏఎన్ఎం కమల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి: జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకుని మంగళవారం మండల వైద్యాధికారి వినయ్ ఉప్రెను బౌద్ధ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బౌద్ధ సంఘం నాయకులు అశోక్ మహోల్కర్, దుర్గం దుర్గాజీ, పాండు, ఉప్రె విజయ్, జైరాం, దుర్గం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ కార్నర్ కొత్తపేట ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే, చార్టెడ్ అకౌంట్స్‌డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్స్‌లను శాలువాలతో సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కార్నర్ కొత్తపేట అధ్యక్షుడు రతన్ గేన్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడం అభినందనీయమన్నారు. డాక్టర్లు కొత్తపల్లి శ్రీనివాస్, అనిత, రమాకాంత్, శేషగిరిరావు, కార్తీక్, రమ్య, చార్టెడ్ అకౌంటెంట్స్ దినేష్ సోని, కృష్ణకాంత్, అసావ, లయన్స్ క్లబ్ సభ్యులు అరుణ్‌లోయ, కోశాధికారి రవి, వర్మ, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోస్టల్ డే

రెబ్బెన: లయన్స్ క్లబ్ గోలేటి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్, పోస్టల్ డేను ఘనంగా నిర్వహించారు. గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి డిస్పెన్సరీ వైద్యాధికారి ఎం. మురళీని డాక్టర్స్ డే సందర్భంగా శాలువాతో సన్మానించారు. అనంతరం పోస్టల్ డే సందర్భంగా గోలేటి పోస్ట్‌మాస్టర్ గంగాధర్, పోస్ట్ ఉమెన్ కృష్ణవేణిలను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు అన్నం రమేశ్, కార్యదర్శి మారిన చందర్, అడ్మినిస్ట్రేటివ్ భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంగాధర్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

సంక్షిప్త వార్తలు

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన లోన్కరి మల్లయ్య రూ.15000, సాయికిరణ్ రూ.12,500, చెడువాయి గ్రామానికి చెందిన గోబిర సుగుణ రూ.50,000, పెంచికల్‌పేట్ గ్రామానికి చెందిన తోట మధుకర్ రూ.15,500ల సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారులకు బీజేపీ మండల అధ్యక్షుడు కుకుడే రాజేశ్ అందజేశారు. బీజేపీ మండల నాయకులు గణపురం నాగన్న, జుగ్గరి మధుకర్, జునుగరి ప్రభాకర్, సాయిరే సాయికృష్ణ, దుగుంట రాజన్న, వెంకన్న, రాజన్న, బండి ప్రభాకర్, పల్లెం పురుషోత్తం, వైకుంఠం, చిలువేరు భాస్కర్, సురేశ్ పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన సీపీఎం నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్పుల రాజేందర్‌ను సీపీఎం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్, నియోజకవర్గ కన్వీనర్ కుశన రాజన్న ఉన్నారు.

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

కెరమెరి: మండల కేంద్రంలోని వివిధ వాడల్లో పేదలకు మంజూరైన తొమ్మిది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మంగళవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూమిపూజ చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రూ.5 లక్షలను పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణానికి వినియోగించాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిడాం జగన్నాథ్ రావు, వాజిద్ దేశ్‌ముఖ్ తదితరులు ఉన్నారు.

మొక్కల పంపిణీ

రెబ్బెన: మండలంలోని గోలేటి విలేజ్‌లో శ్రీ సేవాలాల్ చారిటబుల్ ట్రస్ట్, గోలేటి యూత్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ 70వ ఫౌండేషన్ డే సందర్భంగా గ్రామస్తులు మొక్కలను పంపిణీ చేశారు. సుహాసన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర ఎంతో కీలకమన్నారు. గ్రామస్తులు దుప్పానాయక్, రాజారత్నం, సురేశ్, రమేశ్, లోకయ్య, రవీందర్, ఇందాల్‌సింగ్, ప్రదీప్, గణేశ్ పాల్గొన్నారు.

'మలబార్ గోల్డ్ కంపెనీతో స్వర్ణకారులకు నష్టం'

ఆసిఫాబాద్: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో రూ. 700 కోట్లతో ఏర్పాటు చేస్తున్న మలబార్ గోల్డ్ కర్మాగారంతో స్వర్ణకారులకు తీవ్ర నష్టం జరుగుతుందని జిల్లా స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లగొండ శ్రీరాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం ప్రారంభించే ఈ కార్మాగారంతో తాము ఉపాధి కోల్పోతామన్నారు. శ్రీరాం పెంటయ్య చారి, బట్టుపెల్లి విఠలాచారి, చిలుకూరి మహేశ్ చారి, నల్లగొండ తిరుపతి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

రెబ్బెన: మండలంలోని గ్రామాల్లో సీజన్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం అన్నారు. మంగళవారం ఎంపీడీవో శంకరమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీల కారణంగా రోడ్లపైకి నీరు పారుతోందని పేర్కొన్నారు. చాపిడి శివ, గజానంద్, రాహుల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెంచికల్‌పేట్: మండలంలోని గుండేపల్లి గ్రామానికి చెందిన సిడం రాధ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి మంగళవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు ఆదేశాల మేరకు రూ.15 వేలు అందజేశారు. పాలే సంతోష్, పురుషోత్తం, డోకె రవీందర్, ఎల్లూరి శ్రీనివాస్, మాడావి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీ

దహెగాం: పండ్ల తోటల పెంపకానికి రైతులకు సబ్సిడీ అందిస్తున్నామని ఉద్యానవన శాఖ కాగజ్‌నగర్ డివిజన్ అధికారి సుప్రజ తెలిపారు. మండలంలోని ఐనం, బీబ్రా గ్రామాల్లో సాగు చేస్తున్న ఆయిల్‌పాం తోటలను మంగళవారం పరిశీలించారు. ఆయిల్‌పాం మొక్కలతోపాటు పండ్ల తోటలైన జామ, డ్రాగన్, బొప్పాయి, జాక్‌ఫ్రూట్‌కు 40 శాతం సబ్సిడీ, మామిడికి రూ.75 వేల రాయితీ ఉంటుందని తెలిపారు. వివరాలకు 89777 13965 నంబరులో సంప్రదించాలని సూచించారు.